గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకం

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని...దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుంచి మాడ్రన్ బస్టాండు వరకు ఆదివారం మొదటి దశ జనగణనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చాలాయేండ్ల తర్వాత దేశంలో జనగణన చేయడం జరుగుతుందన్నారు. 2021లో జనగణన జరగాల్సింది కానీ కోవిడ్ కారణంగా జరగలేదన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి చేస్తునన్న జనగణన ఇది 16వ సారి అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత మొదటి జనగణన అని మొదటి సారి డిజిటల్ విధానంలో జనగణన నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వీయగణన అనే విధానం తొలిసారి ప్రవేశపెట్టిన జనగణన ప్రక్రియలో నూతన అధ్యాయానికి నాంది పలకడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం స్వీయ గణన ద్వారా కల్పించారని తెలిపారు. ఇందులో 34 ప్రశ్నలు ఉన్నాయని 5 నిమిషాల్లో స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయవచ్చని తెలిపారు. స్వీయ గణన కోసం హెచ్‌టిటిపిఎస్://ఎస్ఈ. సిఈఎన్ఎస్‌యుఎస్. జీవోవి. ఐఎన్‌సైట్‌లో మొబైల్ నంబరు ద్వారా లాగిన్ అయ్యి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 11 నుంచి జనగణన ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. అనుభవజ్ఞులైన సిబ్బందిని జనగణన సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లుగా నియమించి వారికి ప్రత్యేక ఐడీ కార్డులు జారీ చేశామని ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించాలన్నారు. జనగణన పేరుతో ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఇంటికి వచ్చి వివరాలు అడిగే అవకాశం ఉంటుందని అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. జనగణనలో పాల్గొనే సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డుల పై క్యూ ఆర్ కోడ్ ఉంటుందన్నారు. దానిని స్కాన్ చేస్తే అధికారిక వెబ్ సైట్‌లో పొందుపర్చిన వారి పూర్తి వివరాలు వస్తాయని ప్రజలు గమనించాలన్నారు. జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని...జనగణనలో భాగస్వాములు అయ్యే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్‌రడెడ్డి, డిఎస్సి డివో హావీద్, సెక్యూరిటీ అధికారి రామస్వామి, ఎంఈవోలు, ఎన్యూమరేటర్లు, పలు సంఘాల ప్రతినిధులు, తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

పాంపూర్ పెద్దమ్మ ఆలయంలో చోరీ
-సిసి టివిలో రికార్డు అయిన దొంగల దృశ్యాలు

అల్లాదుర్గం, మే 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని రాంపూర్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో శనవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దోపిడికి పాల్పడ్డారు. ఆలయం తలుపులు పగులకొట్టి ఆలయంలోకి చొరబడిన దొంగలకు విలువైన వస్తువులు లభ్యం కాకపోవడంతో అమ్మవారి చేతిలో ఉన్న రెండు కత్తులు, ఒక వెంటి ఆభరణంను అపహరించుకపోయారు. ఆలయంలో దొంగతనం చేస్తున్న దృశ్యాలు సీసీ టీవిలో స్పష్టం రికార్డు అయినాయి. ఆలయ కమిటి బాధ్యుల సమాచారం మేరరకు ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో క్లూస్ టీం ఆలయంలో ఆధారాలు సేకరిస్తున్నారు. సిసి పుటేజ్ ఆధారంగా దొంగతనం కేసును చేధిస్తామని ఎస్ఐ శంకర్ తెలిపారు.


సిసి కెమెరా పుటేజిలో రికార్డ్ అయిన దొంగల దృశ్యాలు

విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించాలి

.. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం
.. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
.. పటాన్ చెరులో ఘనంగా ప్రారంభమైన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక 10వ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు
.. లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్
.. ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు
.. కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారులు, తల్లిదండ్రులు

క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పటాన్ చెరు, మే 10, ప్రభాత వార్త :
ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత, శారీరక ధారుడ్యత కోసం విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్స హించాలని నియోజకవర్గంలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని భారత రత్న పివి నరసింహారావు ఆడిటోరియంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సౌజన్యంతో లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక 10 జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై, లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో కరాటే పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 2000 మంది క్రీడాకారులు టోర్నమెంట్ కు హాజరు కావడం పటాన్ చెరు నియోజకవర్గం యొక్క ఖ్యాతిని నలుదిశలా చాటి చెప్పినట్లు అయ్యిందని అన్నారు. చిన్ననాటి నుండి తనకు క్రీడలు అంటే ఎంతో మక్కువ అని, నియోజకవర్గ స్థాయిలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానాన్ని ఆధునికరించడంతోపాటు, ఏడాది పొడవునా వివిధ క్రీడ అంశాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారుల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా మూడు మినీ స్టేడియాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాలు అత్యంత ప్రమాదకరంగా మారాయని. సమాజం నుండి వాటిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి దశ నుండి పిల్లలకు వాటి దుష్పరిమానాలను వివరించాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల పైన ఆసక్తి పెంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. క్రీడాకారులకు ఎటువంటి సహకారం కావాలన్న తనను సంప్రదించాలని కోరారు.

కరాటే పోటీల నిర్వహణ కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ 5 లక్షల రూపాయల సొంత నిధులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, అంజయ్య యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, దశరథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్రరెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, వెంకటేష్, చంద్రశేఖర్, షకీల్, టోర్నమెంట్ నిర్వాహకులు రాజు యాదవ్, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు, తల్లిదండ్రులు, అకాడమీ మాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బొల్లారం అభివృద్ధికి రూ.18 కోట్లు..
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

జిన్నారం, మే10, ప్రభాత వార్త : బొల్లారం డివిజన్ అభివృద్ధి పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.18 కోట్ల నిధులు కేటాయించడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు వి.చంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి నేతృత్వంలో వద్ద క్షీ రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక చొరవతోనే డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయని నాయకులు తెలిపారు. అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులకు అభినంద నలు తెలియజేశారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న పనులు వేగంగా పూర్తయి, బొల్లారం రూపురేఖలు మారుతాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ, నర్సింహారాజు, నాయకులు సంపత్ రెడ్డి, వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణంరాజు, రాజ్ గోపాల్, యువజన నాయకుడు బషీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్, మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, చక్రపాణి, శేఖర్, లక్కన్ సింగ్, దిగంబర్, నవీన్, కమిటీ సభ్యులు

అవినీతి రాజ్యమేలుతున్న తహసీల్దార్ కార్యాలయం

కార్యాలయంలో బ్రోకర్లదే హవా...
ఎన్వోసిలు లేకుండానే పట్టాలు...
మార్టిగేజ్ తుంగలో తొక్కి పట్టచేస్తున్న వైనం...

పాపన్నపేట, మే 10, ప్రభాతవార్త: పాపన్నపేట తాసిల్ కార్యాలయంలో బ్రోకర్లదే హవా నడుస్తుంది , సంబంధిత కాగితాలు ఉన్న లేకపోయినా లీగల్ ,ఇల్లీగల్ అనే తేడానే లేదు, అన్ని సరిగా ఉన్న పని కాదు, అదే బ్రోకర్ ద్వారా వెళితే ఏ పనైనా ఏ కాగితం లేకున్నా క్షణాల్లో పనులు చకచకా సాగిపోతున్నాయి.

వివరాల్లోకి వెళితే పాపన్నపేట తాసిల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది. నిబంధనల ప్రకారం అన్ని సక్రమంగా ఉంటేనే భూపట్టా చేయాలి కానీ ఇక్కడ అదేమీ లేదు, బ్రోకర్ల ద్వారా వెళ్లారంటే ఇల్లీగల్ పనులైన చక చకా సాగిపోతున్నాయి, అన్ని సక్రమంగా ఉన్న బ్రోకర్ లేకుండా వెళితే సంబంధిత అధికారి రకరకాల కొర్రీలు పెడుతూ రైతులకు చుక్కలు చూపెడుతున్నాడు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఏదైనా అధికారుల ద్వారా పొరపాటు జరిగితే అన్ని ఆధారాలతో రైతులు వెళ్లిన అది ఏది పట్టించు కోకుండా చేతనైతే కోర్టుకు వెళ్ళు అంటూ ఉచిత సలహాలు ఇస్తూ సంబంధిత అధికారి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు . ముఖ్యంగా ఎవరిదైనా రైతు పట్టా మరొకరి పేరుపై మారాలంటే ఏ బ్యాంకులో కూడా లోన్ తీసుకుని ఉండకూడదు. ఒకవేళ ఉన్న ఆ డబ్బు బ్యాంకులో చెల్లించి ఎన్‌ఓసి (నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్) తీసుకోవాలి. అలాంటప్పుడే పట్టా మార్పిడి నిబంధనల ప్రకారం చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఆ చట్టాలు ఏమి వర్తించడం లేదు, స్థానిక తాసిల్ కార్యాలయ అధికారులు కొంతమంది బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా పనులను చకచకా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే కొంతమంది రేషన్ డీలర్లతోపాటు నమ్మకస్తులైన సర్పంచులు కంప్యూటర్ ఆపరేటర్లు, రెవెన్యూ శాఖలో కిందిస్థాయి ఉద్యోగుల ద్వారా డబ్బులు తీసుకుంటూ సంబంధిత అధికారి పనులు చేసి పెడుతున్నాడు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా మండల పరిధిలోని చాలా గ్రామాల్లో పట్టా మార్పిడిలో పెద్ద ఎత్తున అవినీతి సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

సంబంధిత జిల్లా కలెక్టర్ వీటిపై సమగ్ర విచారణ చేసి సంబంధిత అధికారిపై చర్య తీసుకోవాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. అయితే రైతుల వద్ద నుండి బ్రోకర్ రెండింతలు వసూలు చేసి అందులో సగం సంబంధిత అధికారికి ఇచ్చి మిగతా సగం బ్రోకర్ తీసుకుంటున్నట్లు తెలిసింది. అయితే దీంతో బ్యాంకులు ఇచ్చిన రుణాలు వసూలు కాక సంబంధిత బ్యాంక్ దివాలు తీసే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వానికి రైతులకు సంధానకర్తగా ఉండాల్సిన అధికారి తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని నిందా ఉంచుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రైతులకు బినామీల నుండి రక్షణ కల్పించాల్సిందిగా వారు కోరుతున్నారు.

తహసిల్దార్ కార్యాలయం

ఫోటోల మార్ఫింగ్‌కు పాల్పడుతున్న
విద్యుత్ శాఖ ఉద్యోగి అరెస్ట్

హుస్నాబాద్ రూరల్, మే 10, ప్రభాతవార్త:
తోటి ఉద్యోగులు, బంధువుల ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగిని ఆదివారం హుస్నాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈనేపధ్యంలో హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామానికి చెందిన శ్రీబద్రి మహేష్ (39), విద్యుత్ శాఖలో ఆర్టిసన్‌గా పనిచేస్తున్నాడని, తన కార్యాలయంలో పనిచేసే తోటి ఉద్యోగులు, బంధువుల వాట్సాప్ స్టేటస్ ఫోటోలు, సోషల్ మీడియాలో ఉన్న చిత్రాలను సేకరించి, ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ సహాయంతో అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్నాడని, ఈ విషయాన్ని గమనించిన విద్యుత్ శాఖ సిబ్బంది హుస్నాబాద్ డి.ఈ. కృష్ణయ్య ఫిర్యాదు చేయగా వెంటనే కేసు నమోదు చేసి, హుస్నాబాద్ సీఐ కొంద్ర శ్రీనివాస్‌తో కలిసి సమగ్ర విచారణ చేసి నిందితుడిన్ని అరెస్ట్ చేసి హుస్నాబాద్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచామని, విచారణ అనంతరం న్యాయమూర్తి నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించగా, అతడిని సిద్దిపేట జైలుకు తరలించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ ఇతరుల వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఎస్ఐ లక్ష్మారెడ్డి

నర్సాపూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలంలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్ఐ రంజిత్‌కుమార్ రెడ్డి

ఎదురెదురుగా రెండు బైకులు ఢీ
ఇద్దరు వ్యక్తులు మృతి
వెనకాల వస్తున్న ఆటో ప్రయాణికులకు సైతం గాయాలు

నర్సాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

నర్సాపూర్ , మే 10, ప్రభాతవార్త :
ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా, పఠాన్ చెరువు మండలం, చిన్నకంజర్ల గ్రామానికి చెందిన యటకాని నర్సింగరావు(29) మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం, లింగాపూర్ గ్రామానికి చెందిన పిల్లి భవానితో సంవత్సరం క్రితం వివాహం జరిగింది. గత నెల క్రితం ఓ పాప పుట్టగా పాపన చూడడానికి తన బైక్ పై లింగాపూర్ భయలుదేరాడు. నర్సాపూర్ శివారులోని ఆనంద్ గార్డెన్ సమీపంలోకి రాగానే నర్సాపూర్ నుండి దౌల్తాబాద్ వైపు వస్తున్న మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెంకట్రావు పెట్ గ్రామానికి చెందిన కోడిగండ్ల దిలీప్(18) తన బైకును అతివేగంగా, అజాగ్రత్తతో నడుపుతూ నర్సింగరావు బైకును ఢీకొట్టాడు. ఈ రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలు కాగా నర్సింగరావు అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మరో బైక్ నడిపిస్తున్న దిలీప్ ను నర్సాపూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షి ంచి అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు. అలాగే దిలీప్ నడుపుతున్న బైక్పై వెనకాల కూర్చున్న మనోహర్ కు గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా ఈ ప్రమాదం జరిగిన సమయంలో బైక్లు రోడ్డుపై పడిఉండగా నర్సాపూర్ వైపు నుండి దౌల్తాబాద్ వైపు వస్తున్న ప్యాసింజర్ ఆటో బైకులను ఢీకొట్టి అదుపుతప్పి రోడ్డు క్రిందకు దూసుకెళ్ళి రోడ్డు పక్కనే ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసిన డీసీఎంను ఢీకొన్నది. ఆటోలో ఉన్న గుమ్మడి అశోక్, నీరుడి కవిత, రమేశ్ మరియు ఇతర ప్యాసింజర్లకు గాయాలయ్యాయి. మృతుడి కుటుంభ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ నాయబ్ ఖ్వాజీ కార్యాలయం ప్రారంభం

పటాన్‌చెరు, మే 10, ప్రభాత వార్త :
పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో తెలంగాణ ప్రభుత్వ నాయబ్ ఖ్వాజీ కార్యాలయం అధ్యక్ష ఖ్వాజీ హాజీ సయ్యద్ లతీఫ్ అలీ ఖాద్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గానికి సంబం ధించిన నాలుగు మండలాల ముస్లిం వివాహాల రిజిస్ట్రేషన్ నాయబ్ ఖ్వాజీ హాఫీజ్ మొహమ్మద్ ఇబ్రహీం ను సంప్రదించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవాలని తెలిపారు. ముస్లిం వివాహం నిఖా జరిగిన తర్వాత, ఆ వివాహాన్ని రిజిస్టర్ చేయడం చట్టపరంగా ముఖ్యమని తెలిపారు. ఖ్వాజీ జారీ చేసిన నిఖానామా భారత చట్టం ప్రకారం చెల్లు బాటు పరిగణించబడుతుందని తెలిపారు. దీని కోసం ఖాజీ కార్యాలయంలో నిఖానామా నమోదు చేస్తారని తెలిపారు. వధూవరులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, ఆహ్వాన పత్రికను సమర్పించి తమ వివాహాన్ని రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు. ఖ్వాజీ కార్యాలయాలు మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలో, ప్రాంతీయ వక్ఫ్ బోర్డు ఆమోదంతో పనిచేస్తా యని, వివాహాలు ధార్మిక కార్యకలా పాల కోసం ఇది ఏర్పాటు చేయబడ తాయని, ఖ్వాజీ కార్యాలయ అధికారిక గుర్తింపు కోసం తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు వెబ్ సైట్ ను సంప్ర దించడం మంచి దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సయ్యద్ జహీ ర్, ఇమామ్ సహబ్ జామ మస్జిద్ బిహెచ్ఇఎల్ మొహ మ్మద్ అబ్దుల్ సత్తార్, డాక్టర్ ఫహీం, ఇస్మాయిల్, జావిద్ హుస్సేన్, ముజీబుర్ రహ్మాన్, సలీంఖాన్, ముస హా, అన్సార్, నవీంర్, యూసుఫ్, వాజిద్, పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఏడుపాయల్లో భక్తుల సందడి

పాపన్నపేట, మే 10, ప్రభాతవార్త : పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఆదివారం భక్తుల తో కిక్కిరిసింది , వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మ వారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉండాల్సి వచ్చింది భక్తులు. ఐతే స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఏడుపాయలకు చేరుకొని దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు , దీంతో ఎక్కడ చూసినా భక్తుల సందడి నెలకొంది, ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం కుంకుమార్చనలు, తల నీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు, ఇందులో భాగంగా వేద పండితులు శంకర శర్మ, పార్థివ్ శర్మ, రాము, నాగరాజు, రాజశేఖర్ శర్మ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏడుపాయల నూతన ఈవో వీరేశం ఆలయ సిబ్బంది, సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మాచారి, నర్సింలు, బత్తినీ రాజు, వరుణ చారి, నరేష్, ఏర్పాట్లు చేయగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

దొంగతనం కేసును ఛేదించిన ములుగు పోలీసులు

ములుగు, మే 10 (ప్రభాతవార్త):
ములుగు మండలం చిన్నతిమ్మాపూర్ గ్రామంలో జరిగిన దొంగతనం కేసును ములుగు పోలీసులు ఛేదించారు. గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.రవిరాజు తెలిపిన వివరాల ప్రకారం చిన్నతిమ్మాపూర్ గ్రామానికి చెందిన శాలివాహిని నర్సింలు ఇంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా నులకజోడు గుర్రండికి చెందిన పుత్రకొండ బాలకృష్ణ, మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం పెద్దమ్మ కాలనీకి చెందిన మడిగెల బాలచందర్, దమ్మాయిగూడ జవహర్ నగర్‌కు చెందిన ఇప్పలపల్లి నరేష్‌లు కలిసి ఈనెల 4వ తేదీన దొంగతనానికి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న బీరువా తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్ళారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ములుగు ఎస్ఐ రఘుపతి కేసు నమోదు చుసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఈనెల 9వ తేదీ శనివారం మధ్యాహ్నం ములుగు ఎస్ఐ, సిబ్బంది కలిసి వంటిమామిమడి చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో అనుమానా స్పదంగా సంచరిస్తూ కనిపించిన పుత్రకొండ బాలకృష్ణను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఇతనిపై గతంలో శామీర్‌పేట జీనోవ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు ఉన్నట్లు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. నిందితుడిని పట్టుకున్న ములుగు ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని సిఐ రవిరాజు అభినందించారు.

గ్రామ కంఠంలో బడా భవంతి

అమీన్ పూర్ మే10 , ప్రభాత వార్త: అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గ్రామ కంఠంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భారీ భవనంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్రోచ్ రోడ్డు లేకుండా, సెట్‌బ్యాక్స్ పాటించకుండా ఐదు అంతస్తుల భవనం నిర్మాణం పూర్తి దశకు చేరుకున్నప్పటికీ జీహెచ్ఎంసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో అధికారులు తొలుత నామమాత్రంగా చర్యలు చేపట్టి మమ అనిపించుకున్నారని, అనంతరం నిర్మాణదారులతో ఏవైనా ఒప్పందాలు జరిగాయో తెలియదుగానీ పూర్తిగా మౌనం వహించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణంపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు. అమీన్ పూర్ ప్రాంతం అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిందని, కొందరు అధికారుల సహకారం లేకుండా ఇలాంటి నిర్మాణాలు సాధ్యం కావని ప్రజలు బహిరంగంగానే విమర్శి స్తున్నారు. గ్రామ కంఠంలో నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మాణాలు సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరించ దం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అను మతులు లేకుండా ఇష్టారాజ్యం గా నిర్మించిన భవనాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవా లని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

గన్‌పార్కు వద్ద నిరసన తెలుపుతున్న నరేందర్‌గౌడ్ తదితరులు

ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన

సైఫాబాద్, మే 10 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రపర్యటనకు వ్యతిరేకంగా అనేక మంది బిసిలు నగరంలో నల్ల జెండాలు, బెలూన్‌లు చేబూని పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం నుంచి గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు కొనసాగింది. అనంతరం నరేందర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జనగణనలో బిసిల కులగణన చేస్తామని పార్లమెంట్‌లో హామీ ఇచ్చి ప్రస్తుతం అమలు చేయడం లేదని ఆరోపించారు. బిసి ప్రధానిగా చెప్పుకుంటున్న మోదీ బిసిలకు చేసింది ఏమిలేదని విమర్శించారు. మోదీ ప్రధానిగా ఉన్న 11 ఏళ్ళలో బిసిలకు చేసింది ఏమిలేదని, ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పిలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కేంద్రం జనగణనలో కులగణన చేపట్టెందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశంలోని బిసిలంతా ఐక్యమై బిజెపికి తగిన గుణపాఠం చెపుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు రజిత పటేల్, సరితా, రామారావు, నర్సింహులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్ల రామకృష్ణ హౌస్ అరెస్టు

ఆళ్ల రామకృష్ణను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

సైఫాబాద్, మే 10 ప్రభాతవార్త: నేషనల్ ఓబిసి ఇంటెలెక్చ్యువల్ ఫోరం ఛైర్మన్, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణను ఆదివారం ఉదయం పోలీసులు హౌస్ అరెస్టుచేశారు. ఆయన నివాసానికి పోలీసులు పెద్దఎత్తున చేరుకుని ఇంట్లోనే నిర్బంధించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హను మంతరావు జనగణనలో ఓబిసి కాలమ్ చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శనివారం నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. హనుమంతరావుకు మద్దతుగా ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో శని వారం పెద్దఎత్తున ర్యాలీ చేపట్టి సంఘీభావం తెలియజేశారు. హనుమంత రావుకు మద్దతుగా బిసి సంఘాలతో కలిసి నేడూ పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించేందుకు ఆళ్ల రామకృష్ణ సన్నద్ధమవుతున్నారు. కాగా ప్రధాని నరేంద్రమోదీ రాక సందర్భంగా నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆళ్లను పోలీసులు హౌస్ అరెస్టుచేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం బిసిలపట్ల మొండివైఖరి అవలంబిస్తూ వివక్ష చూపు తుందన్నారు. నరే ంద్రమోదీ ఓబిసినని చెప్పుకుంటూనే ఆర్‌ఎస్‌ఎస్ అజెం డాను అమలు చేస్తున్నారని, మోదీ ప్రభుత్వం బిసిల అణిచివేసే కుట్రలకు తెరలేపిందన్నారు. ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని ఆయన హెచ్చరించారు.

బండి రమేష్‌కి అభినందనలు వెల్లువ

కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ రమేష్‌ను అభినందిస్తున్న సంఘం సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, మే 10, ప్రభాతవార్త : కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన బండి రమేష్‌కి అభినందనలు వెల్లువ కొనసాగుతోంది. నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ కమ్మ సంఘంతో పాటు ఈసీఐఎల్ సంఘం నాయకులు ఆదివారం బండి రమేష్‌ని నియోజకవర్గ పార్టీ కార్యా లయం హేమ దుర్గాభవన్‌లో కలిసి పూలబొకే ఇచ్చి శాలువా కప్పి సన్మా నించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీనగర్‌లో నంద మూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో పాదయాత్ర నిర్వహిస్తానని రమేష్ తెలిపారు.

బ్రెయిన్ డెడ్ యువకుడి అవయవదానం

జూబ్లీహిల్స్, మే 10, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్‌డెడ్ అయిన యువకుడి కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకొచ్చారు. అంబర్‌పేట్‌కు చెందిన చీరాల సంకీర్త్(21) గత నెల 25 తేదీన నాగోల్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురై తలకు తీవ్ర రక్తస్రావమైంది. ప్రాథమిక చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు బంజారాహిల్స్‌లోని సిటీన్యూరో ఆస్పత్రికి సంకీర్త్‌ను తరలించారు. ప్రాణా పాయ స్థితిలో ఉన్న సంకీర్త్‌కు న్యూరో సర్జికల్ నిపుణులు అత్యవసర శస్త్ర చికిత్సలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. అతని శరీరం వైద్యానికి సహ రించకపోవడంతో ఈ నెల 9వ తేదీన బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించారు. సంకీర్త్ తల్లిదండ్రులు చీరాల రవిప్రకాశ్, తల్లి చీరాల శ్రీదేవి కుమారుడు చనిపోయి నప్పటికి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అవయవాలు దానం చేయాలని నిర్ణ యించి ముందుకొచ్చారు. సిటీన్యూరో వైద్యుల జీవన్‌దాన్ విభాగానికి సమా చారం ఇచ్చి సంకీర్త్ అవయవాలను దానం చేయించారు. ఈ సందర్భంగా అవయవదానానికి ముందుకొచ్చిన తల్లిదండ్రులను వైద్యులు అభినందించారు.

తలసీమియా వ్యాధిపై అవగాహన కల్పించాలి : చంద్రకాంత్ అగర్వాల్

చార్మినార్, మే 10 ప్రభాతవార్త : తలసీమియా వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ అధ్యక్షులు చంద్రకాంత్ అగర్వాల్ అన్నారు. ప్రపంచ తలసీమియా వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం రాఘవేంద్రనగర్ కాలనీలలోని టిసిఎస్‌సి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటికి సహాయం అందించిన పలువురికి ఆయన మెమొంటోలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ అగర్వాల్ మాట్లాడుతూ ఉచితంగా సొసైటీ తరుపున తలసీ మియా వ్యాధిగ్రస్థులకు మందులు అందజేయటంతో పాటు బ్లడ్‌ను ఎక్కి స్తున్నామని తెలిపారు. ప్రజలు తలసీమియా వ్యాధి పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మల్లేశం, సొసైటీ ప్రతినిధులు కె.రత్నావల్లి, డాక్టర్ సుమన్ జైన్, అలీంబేగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉచిత వైద్య శిబిరం

దుండిగల్, మే 10, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో బికెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 36వ ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఫౌండేషన్ అధ్య క్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రోటోకాల్ కోఆర్డినేటర్ కమిటీ వైస్ ఛైర్మన్ బొంగు నూరి కిషోర్‌రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందానికి, బిగ్ న్యూస్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ సాదు యాదవ్, నరసింహారెడ్డి, గజేంద్ర, ప్రజా గాయకుడు శంకర్, శ్రీశైలం యాదవ్, అరుణ్ రెడ్డి, జగన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

నూతన ఆదాయ పన్ను చట్టం పన్ను చెల్లింపుదారులకు అనుకూలం

సంజయ్ బహదూర్, సురేష్ బత్తిని

హైదరాబాద్, మే 10 ప్రభాతవార్త : ఆదాయ పన్ను శాఖ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నూతన ఆదాయ పన్ను చట్టం -2025పై మెగా అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహించింది. "ప్రారంభ్ 2026" పేరుతో మెగా అవుట్ రీచ్ కార్యక్రమం అదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిబి డిటి సభ్యులు సంజయ్ బహదూర్, ప్రత్యేక అతిథి గా ఏపీ, తెలంగాణ ప్రధాన ఆదాయ పన్ను కమి షనర్ సురేష్ బత్తిని హాజరై జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులను అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ అవుట్‌రీచ్ కార్యక్రమంలో పన్నుల నిపుణులు, శాఖ అధికారుల మధ్య నూతన ఆదాయ పన్ను చట్టం ముఖ్య అంశాలు,అమలు విధానంపై జరిగిన చర్చల్లో 150 మందికి పైగా చార్టర్డ్ అకౌంటెంట్లు, న్యాయవాదులు,పన్ను నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ బహదూర్ మాట్లాడుతూ, నూతన ఆదాయ పన్ను చట్టం పన్ను చెల్లింపుదారులకు మరింత అనుకూలంగా ఉండేలా, సులభంగా అర్థమయ్యే విధంగా రూపొందించబడిందని, క్లిష్టతలను తొలగించే దిశగా ఇది ముఖ్యమైన అడుగని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు శాఖ, పన్ను నిపుణుల మధ్య సమ న్వయాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, సంబంధిత వర్గాలలో అవగాహన పెంపొందించ డంలో సహాయపడతాయని అయన అన్నారు. సురేష్ బత్తిని మాట్లాడుతూ పన్ను చెల్లింపుదారులు, ఇతర భాగస్వాములకు ఎల్లప్పుడూ సహకారం అందించేం దుకు శాఖ సిద్ధంగా ఉంటుందని, నవీకరించిన పోర్టల్ సేవలు, చాట్‌బాట్ సదుపాయాల ద్వారా సేవలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. ఏపీ, టిజీ టాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

మెగా అవుట్ రీచ్ కార్యక్రమంలో పాల్గొన్న సంజయ్ బహదూర్, సురేష్ బత్తిని

చంద్రశేఖర్ వేముల మాట్లాడుతూ నూతన ఆదాయ పన్ను చట్టం-2025 అమలుకు సంబంధించి అవ గా హన కల్పించేందుకు ఆదాయ పన్ను శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. పన్ను పరిపాలన సమర్థవంతంగా కొనసాగేందుకు,పన్ను చెల్లింపుదారులకు అవగాహన పెంపొందించేందుకు శాఖ,పన్ను నిపుణుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సలహాదారులు రాందేవ్ బుట్టడా కుమార్ కోట, కార్యదర్శి ఆశిష్ జోషి, ఉపాధ్యక్షులు పి.వి. నారాయణ రావు, జనరల్ కౌన్సిల్ సభ్యులు సోమేశ్వర్, బొజ్జ మధుసూదన్, ప్రకాష్ చోకూడా, ఏపీ దహిమ, రమణ రెడ్డి, శైలేంద్ర శర్మ ఎన్.వి. చారి, పి.ఎస్. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కేబీఆర్ ఉద్యానవనం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తున్న పర్యావరణ ప్రేమికులు

'కెబిఆర్' ఎదుట పర్యావరణ ప్రేమికుల ఆందోళన

జూబ్లీహిల్స్, మే 10, ప్రభాతవార్త : ప్రధాని మోడి పర్యటన నేపథ్యంలో కేబీఆర్ ఉద్యానవనం చుట్టూ చెట్ల నరికివేతను నిరసిస్తూ క్యాన్సర్ ఆసుపత్రి కూడలిలో పలువురు పర్యావరణ ప్రేమికులు ఆందోళనకు దిగారు. చెట్ల నరికివేతను నిలిపివేయాలని, ఎకో సెన్సివిటీ జోన్‌లో చెట్లను నరకవద్దని వారు నినాదాలు చేశారు. ప్లకార్డులు పట్టుకొని తమ ఆందోళనను వ్యక్తం చేశారు. మానవహారంగా ఏర్పడి సేవ్ కేబీఆర్ అంటూ కోరారు.

అమ్మకు ప్రేమను పంచండి : ఎమ్మెల్యే

వృద్ధురాలికి చీర అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్, మే 10 ప్రభాతవార్త: సృష్టికర్తలు తల్లులను ప్రతి ఒక్కరూ గౌరవిం చాల్సిన అవసరం ఉందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొ న్నారు. మదర్స్‌డేను పురస్కరించుకుని మచ్చబొల్లారం హనుమాన్ టేక్డీలోని శ్రీ శంకర శశాంక చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ రజని ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. సమాజ నిర్మాణంలో అమ్మలు పాత్ర కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. గౌరవ మర్యాదలు, ప్రేమ ను తల్లికి పంచాలని ఆయన కోరారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలలో బిఆర్ఎస్ నేతలు డోలి రమేష్, పరమేష్, శరణ్ గిరి, హేమంత్ పటేల్, సాయి గౌడ్, స్వరూప, హరిత పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్

చార్మినార్, మే 10 ప్రభాతవార్త : పాతబస్తీ మొగల్‌పురలోని రాగా ఎద్యు కేషనల్ ఆకాడమీ కాన్ఫరెన్ హాల్‌లో ఆదివారం టిఎస్ మెసా ఉర్దూ ఆఫీసర్స్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 50 విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చే సిన రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో టిఎస్ మెసా రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ అహ్మద్, అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.ఎంఎ నయిమ్, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి తాసుద్దీన్, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తౌఫీకుర్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి మెమొంటోను ప్రదానం చేస్తున్న రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్

సెంట్రింగ్ కార్మికుల బంద్‌కు మద్దతు తెలుపుతున్న బిఆర్ఎస్ నేతలు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

బిఆర్ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

నార్సింగి, మే 10 ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతా రాం ధూళిపాళ పేర్కొన్నారు. ఆదివారం సెంట్రింగ్ కార్మికుల బంద్‌కు బిఆర్ఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ హెచ్ఎండిఏ పరిధిలో జరుగుతున్న 70.శాతం పనులలో స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నిర్మాణ కార్మిక సంక్షేమ నిధులను వెంటనే కార్మిక సంక్షేమానికి వినియోగించాలని, ప్రమాద మరణ పరిహారంను రూ.20.లక్షలకు పెంచాలని, వృద్ధ కార్మికులకు రూ.3.వేల పించన్ ఇవ్వాలని, అర్హులైన వారికి ఇఎస్ఐ, ఆరోగ్య కార్డులు, ప్రమాద భీమా అమలు చేయాలని, సెంట్రింగ్ పనులకు చదరపు అడుగుకు రూ.51. ధరను ప్రమాణీకరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు మేలు జరిగేంత వరకు బిఆర్ఎస్ తరపున అండగా నిలుస్తామని సీతారాం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు కృష్ణా, అశోక్, శ్రీనివాస్, రాములు, విఠల్ పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి పాటుపడాలి : తలసాని

అడ్డగుట్ట, మే 10 ప్రభాతవార్త: ప్రజలకు అందుబాటులో ఉంటూ కాలనీల అభివృద్ధికి అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సనత్ నగర్‌లోని అల్లాహుద్దీన్ కోటీ నూతన అధ్యక్షుడు అస్రఫ్‌అలీ, కార్యదర్శి వసీన్ ఖాన్ ఎన్నికైన సందర్భంగా ఆదివారం మారేడ్‌పల్లిలోని తలసాని క్యాంప్ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, సురేష్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, ఖలీల్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఎదుగుదలకు హోమం

ముషీరాబాద్, మే 10, ప్రభాతవార్త: విద్యార్థులలో విద్యాపరంగా, విలువల పరంగా సంపూర్ణ ఎదుగుదల కోసం నిర్వహించేదే విద్యార్థి హోమం అని రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోదమయానంద తెలిపారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని రామకృష్ణమఠంలో విద్యార్థి హోమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామి బోదమయానంద మాట్లాడుతూ విద్యార్థి హోమం పిల్లల చదువు, నడవడిక, ఏకాగ్రత మరియు సంపూర్ణ శ్రేయస్సు కోసం నిర్వహించే ఒక పవిత్రమైన, శక్తివంతమైన సంప్రదాయమని పేర్కొన్నారు. హోమం సమయంలో విద్యార్థులు ఆలోచనా శుద్ధి, క్రమశిక్షణ, ఏకాగ్రత, తల్లి తండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవం, మంచి నడవడిక ఏర్పడాలని పవిత్ర మంత్రాలు జపిస్తారని, రామకృష్ణమఠంలోని ఆధ్యాత్మిక చైతన్యవంతమైన వాతావరణంలో ఈ హోమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ హోమం సందర్భంగా ముందుగా విద్యార్థులు మొదటి గురువులుగా భావించే తమ తల్లి తండ్రులకు పాదపూజ చేస్తారని, పాదపూజ చేయటం ద్వారా తల్లి తండ్రుల పట్ల కృతజ్ఞత, వినయం, గౌరవం, ప్రేమ పెంపొందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లి తండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులను ఆశీర్వదిస్తున్న స్వామి బోదమయానంద

గ్రామ పాలన అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి

టిజిఇ జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి

చిక్కడపల్లి, మే 10 (ప్రభాతవార్త) : రాష్ట్రంలోని గ్రామపాలన అధికారుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, దీనిపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తా మని టీజీఈ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొ న్నారు. సీసీఎల్ఏ కార్యాలయ ఆవరణలోగల డీసీఏ కార్యాలయంలో గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశా నికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్ర రావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా వి. లచ్చిరెడ్డితో పాటు డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ హాజరయ్యారు. లచ్చిరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను బలోపే తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారుల సమస్యలను పరిష్కరించేందుకు తమ జేఏసీ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. రికార్డ్ అసిస్టెంట్ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నవారికి జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు కల్పించాలి, సర్వీస్ క్రమ

మాట్లాడుతున్న లచ్చిరెడ్డి

బద్ధీకరణ, ప్రొబేషన్ డిక్లరేషన్ పెండింగ్‌లో ఉన్న వారికి వెంటనే పూర్తి చేయాలి, ఆన్‌లైన్ ద్వారా ధ్రువీకరణ పత్రాల విచారణ, అప్‌లోడ్ బాధ్యతలు పెరిగినందున అందరికీ ల్యాప్‌టాప్‌లు లేదా ట్యాబ్‌లు పంపిణీ చేయాలి, శాఖాపరమైన పరీక్షలు, సర్వే శిక్షణను జిల్లా కేంద్రాల్లోనే నిర్వహించాలి, మెడికల్ గ్రౌండ్స్, పరస్పర బదిలీలు మరియు ఒంటరి మహిళా ఉద్యోగుల బదిలీలు చేపట్టాలి, ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక ఆఫీసర్ కార్యాలయాన్ని నిర్మించాలి.

అలాగే ఖాళీగా ఉన్న గ్రామ పాలన సహాయకుల పోస్టులను భర్తీ చేయాలి, రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన జేఏసీ నేత లకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అర్జున్ మల్లారం, సెక్రటరీ జన రల్స్ లక్ష్మీనరసింహులు, దాసరి వీరన్న, అసోసి యేట్ అధ్యక్షులు చంద్రయ్య, చిరంజీవి, కోశాధికారి బాలకృష్ణ, మహిళా నాయకురాలు స్వాతి, శివరం జని, శోభ, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మోండా డివిజన్ నుంచి మోదీ సభకు తరలి వెళ్తున్న బిజెపి శ్రేణులు

ప్రధాని సభకు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

కంటోన్మెంట్, మే 10 ప్రభాతవార్త: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో అదివారం తలపెట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోధీ బహిరంగ సభకు మోండా డివిజన్ మాజీ కార్పోరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో వందలాది మంది బిజెపి శ్రేణులు తరలివెళ్ళారు. బిజెపి జెండాలు పట్టుకుని మండు టెండలను లెక్క చేయకుండా కుమ్మరిగూడ, మారేడ్‌పల్లి రెజిమెంటల్ బజార్,ఆదయ్య నగర్ ప్రాంతాల నుంచి పరేడ్ గ్రౌండ్‌కు తరలి వెళ్ళారు.

హెచ్‌ఎంటీనగర్ నుంచి...

మోడి సభకు వెళ్లే బస్సును ప్రారంభిస్తున్న మల్లెల నర్సింగ్‌రావు

నాచారం, మే 10 ప్రభాతవార్త : సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో ఆది వారం నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోదీ సభకు నాచారం ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగరావు ఆధ్వర్యంలో హెచ్ఎంటి నగర్ నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి కార్యకర్తలను సభకు పంపించారు. ఈ సందర్భంగా మల్లెల నర్సింగరావు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రధాని మోదీ నాయకత్వం దేశాన్ని ముందుకు తీసుకెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, అభిషేక్‌గౌడ్, ప్రకాష్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో...

సభను బయలుదేరిన దేవర శ్రీనివాస్, నాయకులు

కార్వాన్, మే 10(ప్రభాతవార్త) : సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన ప్రధాని మోదీ బహిరంగసభకు బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవర శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుడిమల్కా పూర్ డివిజన్ తాళ్లగడ్డ కబడ్డీ స్టేడియం వద్ద నుండి భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, ప్రజలు బయలెల్లినారు. కార్యక్రమంలో నాయకులు అను యాదవ్, నామయాదగిరి, రాజేష్, మల్లేష్, కిషోర్, సంగయ్య, శ్రీధర్, బుచ్చి తదితర నాయకులు ఉన్నారు.

కిస్మత్‌పూర్ డివిజన్ నుంచి...

కిస్మత్‌పూర్ డివిజన్ నుంచి బయలుదేరుతున్న నాయకులు

నార్సింగి, మే 10 ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడీ సభకు రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని కిస్మత్‌పూర్ డివిజన్ నుంచి భారీ ఎత్తున బిజెపి నాయకులు, శ్రేణులు తరళి వెళ్లారు. రాష్ట్ర నాయకులు మహాలింగంగౌడ్, భీమార్జున్‌రెడ్డి, నీరుడు శేఖర్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు జైశ్రీరాం...జైజై శ్రీరాం... నరేంద్రమోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, కాషాయ జెండాలు ఎగురవేస్తూ సభకు వెళ్లారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం మరోమారు విశ్వగురువుగా అవతరించబోతుందన్నారు. మోదీ ఉన్నారన్న భరోసాతో దేశ ప్రజలు విచ్ఛిన్నకర శక్తులను ఎన్నికల్లో ఓడించి పాతాళానికి తొక్కేస్తున్నారన్నారు. అసాధ్యమనుకున్న పశ్చిమ బెంగాల్‌లో కాషాయ జెండాను ఎగుర వేయడం జరిగిందని, ఇక తెలంగాణాలో సైతం కాషాయ జెండాను పాతడం ఖాయమన్నారు. రోజులో 18.గంటల పాటు దేశ అభ్యున్నతి కోసం పరితపిస్తున్న మహానేత ప్రధాని నరేంద్రమోడీ అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో పని చేసే అవకాశం మాకు దక్కడం గర్వంగా ఉందన్నారు. మోడీ సభకు తరలి వెళ్లిన వారిలో పవన్‌సాయి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, స్వామి శేఖర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

బండి సాయిభగీరథ్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలి : మహిళా సంఘాల డిమాండ్

పేట్‌బషీరాబాద్, మే 10, ప్రభాతవార్త : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయి, నిష్పక్షపాత విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని మహిళా సంఘాలు డిమాండ్‌చేశాయి. బాధిత మైనర్ బాలికకు రక్షణ కల్పించి, న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరాయి. బేటీ బచావో – బేటీ పడావో అంటూ నినాదాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం మహిళల భద్రత విషయంలో మాటలకే పరిమితం కాకుండా, చర్యల్లో తమ నిబద్ధతను నిరూపించాలని మహిళా నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పేట్ బషీరా బాద్ పోలీస్‌స్టేషన్ ముందు మహిళా సంఘాలు ధర్నా నిర్వహించాయి. రాజకీయ ప్రభావంతో కేసులను నీరుగార్చే ప్రయత్నాలు ఆపాలని, బాధి తురాలికి న్యాయం జరిగే వరకు తమ న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు పావని గౌడ్, మెట్టుగూడ మాజీ కార్పొరేటర్ రాసురి సునీత, శైలజ, సరిత, గుంటి మంజుల రాణి, గాదె స్రవంతి, అరుణా రెడ్డి తదితర మహిళా సంఘాల నాయకురాళ్లు, స్థానిక మహిళలు, మద్దతుదారులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న మహిళా సంఘాలు

జ్ఞాపకాలను అందిస్తున్న దృశ్యం

గురుశిష్య బంధానికి ప్రతీకగా కోనాపూర్ పూర్వ విద్యార్థుల వేడుక

సదాశివపేట, మే 10, ప్రభాతవార్త :

సదాశివపేట మండలం కోనాపూర్ గ్రామంలో 1991-1992 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆత్మీయ వాతావరణంలో అంగ రంగ వైభవంగా జరిగింది. మూడు దశాబ్దాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న సహపాఠకులు పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందోత్సాహాలతో మమేకమయ్యారు. ఈ అపూర్వ కలయికలో పూర్వ విద్యార్థులు ఎన్ వెంకటేశం, మఠం మల్లికార్జున్, మనోహర్, వెంకటేశం గౌడ్, సిద్ధన్న, పురుషోత్తం, నాగరాజు గౌడ్, నాగన్న, నాగలక్ష్మి తదితరులు పాల్గొని తమ విద్యార్థిదశ అనుభవాలను పంచుకున్నారు. గురువుల సేవలు జీవితానికి మార్గదర్శకమని పూర్వ విద్యార్థులు కొనియాడారు.

స్నేహ బంధాలకు చిరస్మరణీయ వేదికగా నిలిచిన ఈ సమ్మేళనం కోనాపూర్ గ్రామంలో హర్షాతిరేక వాతావరణాన్ని తీసుకొచ్చింది. గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి సర్, శంకరయ్య సార్, నర్సయ్య సార్, భాస్కర్ రావు సార్, నాగరాజు సార్, వీరేశం సార్‌లను ఘనంగా సత్కరించారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

కొల్చారం, మే 10, ప్రభాతవార్త :

తుక్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ఆదివారం ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు. గ్రామానికి చెందిన సర్ధన మల్లమ్మ, యాదగిరి దంపతులకు ప్రభుత్వం ఇల్లు మంజూరు కావడంతో గ్రామస్థుల సమక్షంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం గృహాలు మంజూరు చేయడం ఆనందదాయకమని తెలిపారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కలగాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాజీ రావు, దత్తు రావు, టేక్మాల్ మల్లప్ప, టేక్మాల్ సిద్దప్ప, రామయ్య, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

పిల్లల సమక్షంలో జన్మదిన వేడుకలు

అనాధ పిల్లల సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకున్న జి.టి.ఆర్.

సదాశివపేట, మే 10, ప్రభాతవార్త :

సదాశివపేటలోని సామాజిక వేత, సంఘసంస్కర్త అయినటువంటి జి టి ఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మోమిన్ పేటలోని హెల్ప్ హోల్ సొసైటీ లో అనాధ పిల్లల సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జి టి ఆర్ మాట్లాడుతూ అనాధాశ్రమంలో అనాధ పిల్లల మధ్యన జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అనాధ పిల్లలు దేవునితో సమానమని, వారికి ఎటువంటి సహాయం కావాలన్నా నేను ముందుటానని అన్నారు. ఈ సందర్భంగా అనాధ పిల్లలకు భోజనాలు సమకూర్చి, వారితో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ చరణ్, పోలీస్ పుండరీకం, సలీం, రఫీక్ , తిరుపతి, రాజశేఖర్, చంటి, బన్నీ, అరుణ్, అనిల్, ఆకాష్, మాణిక్యం, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ సభకు తరలివెళ్ళిన బిజెపి శ్రేణులు

మర్కుక్, మే 10 (ప్రభాతవార్త):

సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన ప్రధాని నరేంద్రమోడి సభకు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని బిజెపి శ్రేణులు బస్సుల్లో పెద్దఎత్తున తరలివెళ్ళారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రమేష్‌గుప్తతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మర్కుక్ నుండి హైద్రాబాద్‌కు తరలివెళ్తున్న బిజెపి నేతలు

హున్నాపూర్‌లో బోరును ప్రారంభించిన సర్పంచ్

చౌటకూరు, మే 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని చక్రియాల పంచాయితీ పరిధిలోని హున్నాపూర్‌లో గ్రామస్థులు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడి నివారణకు సర్పంచ్ చిన్నరోళ్లపాటి అనసూయ రాజశేఖర్ ఆదివారం పరిష్కారం చూపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బోరుకు పంచాయితీ నిధులతో సింగిల్ ఫేజ్ మోటారును బిగింపచేసి తాగునీటిని సరఫరా చేశారు. తాగునీటి ఎద్దడిని పరిష్కరించిన సర్పంచ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యమ్రంలో ఉప సర్పంచ్ నార్సింగ్ మొగలయ్య ముదిరాజ్, వార్డు సభ్యులు తుంగె శ్రీశైలం, కొత్తొల్ల శ్రీకాంత్, చిట్కుల శ్రీనివాస్, నాయకులు నరోత్తంరెడ్డి, మన్నె మొగులయ్య, వడ్డె నర్సింలు, శేఖర్, డబ్బనూరి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

హున్నాపూర్‌లో బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ చిన్నరోళ్లపాటి అనసూయ రాజశేఖర్

బిసిలను పట్టించుకోని మోడీ రాజీనామా చేయాలి

- హుస్నాబాద్‌లో అఖిలపక్ష నాయకుల ధర్నా...

హుస్నాబాద్ టౌన్, మే10, ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోడీ బీసీల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ ప్రధానమంత్రి మోడీ రాజీనామా చేయాలని అఖిలపక్ష పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. హుస్నాబాద్ పట్టణంలో భారీ ధర్నా నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో బీసీ సమస్యలపై ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సీనియర్ బీసీ నాయకుడు వి హన్మంతరావుకు మద్దతుగా పార్టీలకతీతంగా బీసీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ధర్నా కారణంగా గంటపాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల్ కమిషన్, రోహిణి కమిషన్ నివేదికల ప్రకారం బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు ఉపకోటా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన, కులగణనలో బీసీ కులాల ప్రస్తావన లేకపోవడం బీసీల పట్ల జరుగుతున్న కుట్రగా అభివర్ణించారు. దేశ రక్షణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలవారు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. దేశంపై ఉన్న భారీ అప్పుల భారం మోసేది కూడా బీసీ సామాజిక వర్గాలేనని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో బీసీలు కీలక పాత్ర పోషించినప్పటికీ, రోహిణి కమిషన్ నివేదిక సంవత్సరాలుగా అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్లు రావడంలో బీజేపీలోని బీసీ నాయకులే అడ్డంకిగా మారుతున్నారని ఆరోపిస్తూ, తెలంగాణ బీజేపీకి చెందిన బీసీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు మేకల వీరన్న యాదవ్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ, వెంకన్న గౌడ్, ఎండి హసన్, భగవాన్, రాములు, కౌన్సిలర్లు గోపగోని శోభన్ గౌడ్, కేశవేణి రమేష్, పూదరి వరప్రసాద్, బొలిశెట్టి రాజు, నాయకులు చెన్నబోయిన విద్యాసాగర్, కూరగాయల సమ్మయ్య, లక్ష్మణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాస్తారోకో నిర్వహిస్తున్న బిసి నాయకులు

నర్సాపూర్ పరిధిలోని తండా నుండి మోడీ బహిరంగ సభకు తరలిన గిరిజన మహిళలు

నర్సాపూర్ మే 10, ప్రభాతవార్త :

హైదరాబాదులో ని పెరేడ్ గ్రౌండ్లో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనాగ్రహ బహిరంగ సభకు బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్‌నుండి బిజెపి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు జిల్లా నుండి సుమార్ 110 బస్సులో, 135 ఫోర్ వీలర్ వెహికల్ లో, 500 ద్విచక్ర వాహనాల్లో కలిసి మొత్తం 6000 మందిని జిల్లా నుండి ఈ బహిరంగ సభకు తరలించినట్లు తెలిపారు. బహిరంగ సభకు తరలివస్తున్న బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు సమకూర్చినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు రాములు నాయక్, జిల్లా నాయకులు నారాయణరెడ్డి, బాదే బాలరాజ్ బోర్వెల్ రాంరెడ్డి, సంఘసాని రాజు బిజెపి నాయకులు, కార్యకర్తలు గిరిజన మహిళలు తదితరులు ఉన్నారు .

మోడీ సభకు రామాయంపేట నుంచి భారీ తరలింపు

రామాయంపేట, మే 10, ప్రభాతవార్త : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు హాజరయ్యేందుకు రామాయంపేట మండలం, రామాయంపేట పట్టణం, నిజాంపేట మండలం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ జెండాలు, నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా బయలుదేరడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అక్కన్నపేట సర్పంచ్ యాదగిరి, మాజీ సర్పంచ్ సిద్ధ రాములు, రామాయంపేట కౌన్సిలర్ శంకర్ గౌడ్, దంతపల్లి సర్పంచ్ బాలరాజు, లక్ష్మాపురం సర్పంచ్ నవీన్, నందిగామ సర్పంచ్ రమేష్, రాంపూర్ సర్పంచ్ ప్రవీణ్, బ్రాజుపల్లి సర్పంచ్ శ్రీనివాస్, నిజాంపేట సర్పంచ్ నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రామాయంపేట మండలంలోని అక్కన్నపేట, ఝాన్సీలింగాపూర్, లక్ష్మాపూర్, కాట్రియాల, దంతేపల్లి, కోనాపూర్, దామరచెరువు, డి.ధర్మారం, రాయిలాపూర్ గ్రామాల నుంచి భారీగా పార్టీ శ్రేణులు సభకు తరలివెళ్లాయి. రాయిలాపూర్ ఉపసర్పంచ్ ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్, దామరచెరువు మాజీ సర్పంచ్ శంకరన్న తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోడీ సభ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ బీజేపీ నాయకులు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.

ఛలో పెరేడ్ గ్రౌండ్స్

పెద్దశంకరంపేట, మే 10, ప్రభాతవార్త: హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద శంకరంపేట నుండి బిజెపి నాయకులు ఆదివారం ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు. మోడీ సభకు తరలి వెళ్ళిన వారిలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు ధ్రువ. వెంకయ్య అంజయ్య, మంగలి కృష్ణ ,సుకుమార్ శంకర్ రావులు తదితరులు ఉన్నారు.

ప్రధానమంత్రి మోడీ సభకు తరలి వెళ్తున్న బిజెపి నాయకులు

నిమ్స్‌లో విజయవంతంగా ఆహారనాళ పునర్నిర్మాణ శస్త్రసచికిత్స

జూబ్లీహిల్స్, మే 10, ప్రభాతవార్త:

నిమ్స్‌లో 13 ఏళ్ల మానసిక వికలాంగ బాలుడు సోల్లు సాయిప్రణీత్‌కు అత్యంత క్లిష్టమైన ఈసోఫాగస్ (ఆహార నాళం) పునర్నిర్మాణ శస్త్రచికిత్సను విజయ వంతంగా నిర్వహించారు. 2024 డిసెంబర్ 5న ప్రమాదవశాత్తు డొమెక్స్ క్లీనింగ్ పౌడర్ తీసుకోవ డంతో బాలుడికి తీవ్రమైన కరోసివ్ గాయం ఏర్ప డింది. ఈ ప్రమాదం తర్వాత బాలుడికి ఆహారం మింగడంలో తీవ్రమైన ఇబ్బందులు తలెత్తాయి. ఆహార నాళం తీవ్రమైన రీతిలో దెబ్బతిని సన్నగిల్లడంతో పోషకాహారం అందించేందుకు కడుపులో ఫీడింగ్ ట్యూబ్ అమర్చారు. గతేడాది జూలై 31న నిమ్స్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో వైద్యులు సమగ్రంగా పరీక్షి ంచి చికిత్స ప్రారం భించారు. కరోసివ్ ఈసోఫాగస్ గాయాల చికిత్సలో అమలులో ఉన్న క్లినికల్ ప్రోటోకాల్ ప్రకారం, పునర్నిర్మాణ శస్త్రచికిత్సకు ముందు ఒక సంవత్సరం పాటు వేచి చూడాల్సి ఉంటుంది. అందువల్ల బాలు డిని ఏడాది పాటు క్రమం తప్పకుండా అవుట్ పేషెంట్ విభాగంలో పర్యవేక్షి ంచారు. ఏప్రిల్ 17న ఆరోగ్యశ్రీ పథకం కింద, ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయంతో సుమారు 5 లక్షల ఖర్చయ్యే ఈసోఫాగస్ పునర్నిర్మాణ శస్త్రచికిత్సను పూర్తి ఉచి తంగా నిర్వహించారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డా. ఎన్.బీరప్ప నేతృ త్వంలో ఈ శస్త్రచికిత్సను నిర్వహించారు. బృందం లో ప్రొఫెసర్ వేణు మాధవ్ తుమ్మ, డా. సూర్య రామచంద్రవర్మ గుంటూరి, డా. భానుతేజ్ బతాల, డా. స్వామి రాజేష్, డా. జేయన్, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగ హెచ్ఓడీ డా. సుకన్య, అనస్తీ షియా బృందం ప్రొఫెసర్ డా.నిర్మల జొన్నవితుల, ప్రొఫెసర్ డా. ఇందిర, ప్రొఫెసర్ ఆన్ కిరణ్, డా. రామకృష్ణ ఉన్నారు. ఈ శస్త్రచికిత్స అత్యంత సవాళ్లతో కూడుకున్నదిగా వైద్యులు తెలిపారు.

బాలుడి ఆహారనాళం పూర్తిగా బ్లాక్అవ్వడం, అలాగే మానసిక పరిస్థితి కారణంగా శస్త్రచికిత్స అనంతర నిర్వహణ క్లిష్టంగా మారిందన్నారు. అయినప్పటికీ వైద్య బృందం విజయవంతంగా చికిత్స పూర్తి చేయగా, ప్రస్తుతం బాలుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా మృదువైన ఆహారం తీసుకుంటున్నాడని డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు. గత 34 ఏళ్లలో సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం 600కు పైగా కరోసివ్ గాయాల కేసులకు చికిత్స అందిం చగా, అందులో 300 మందికి పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. చికిత్స అనం తరం 99.4 శాతం మంది రోగులు సాధారణ పోషకస్థితిని కొనసాగించగలిగారన్నారు.

నిమ్స్‌లోని సమగ్ర వైద్య సేవలు, నైపుణ్యానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహకి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించిన సహకారానికి డైరెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలుగు జానపద కళారూపాల్లో బుర్రకథకు ప్రత్యేక స్థానం

హైకోర్ట్ విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వర్ రావు

చిక్కడపల్లి , మే 10 (ప్రభాతవార్త) : తెలుగు జానపద కళారూపాల్లో బుర్రకథకు ప్రత్యేక స్థానం ఉందని హై కోర్ట్ విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలోని గుండవరపు హనుమంతరావు కళా వేదిక లో గాన సభ నిర్వహణలో గాన సభ పూర్వ అధ్యక్షుడు కళా సుబ్బారావు జయంతి సందర్భంగా ఏడు రోజుల పాటు ప్రముఖులైన కళా కారులచే బుర్ర కథ సప్తాహంలో సాలం క్రిష్ణయ్య బృందం చే పార్వతి కళ్యాణం బుర్ర కథను అద్భుతంగా నిర్వహించి అందరి నుండి ప్రశంసలు అందుకున్నారు. ముఖ్య అతిథిగా జస్టిస్ కాశీ విశ్వేశ్వర్‌రావు హాజరై ప్రసంగించారు. ఇటువంటి కళలను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. భక్తిరసంతో కూడిన పార్వతీ కళ్యాణ ఘట్టాన్ని కళాకారులు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారని ఆయన కొనియాడారు. తెలుగు వారి విశిష్ట జానపద కళారూపమైన బుర్రకథను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో స్వరకిన్నెర చింతలపూడి త్రినాథ్ రావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికత పెరుగుతున్నా.. మన మూలాలైన జానపద కళల పట్ల మమకారం తగ్గకూడదని అన్నారు. కథా గానం ద్వారా సామాజిక అంశాలను, పౌరాణిక గాథలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బుర్రకథ కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. సాలం కృష్ణయ్య బృందం ప్రదర్శించిన పార్వతీ కళ్యాణం బుర్రకథ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. పౌరాణిక గాథను తమదైన శైలిలో, అద్భుతమైన గానం మరియు వాచకంతో ప్రదర్శించి సభికుల నుంచి ప్రశంసలు అందుకున్నారు.

బుర్రకథ కళాకారులను సత్కరిస్తున్న హైకోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వర్‌రావు, చిత్రంలో త్యాగరాయగానసభ అధ్యక్షుడు జనార్ధన మూర్తి

మాల జాతి మనుగడకు పివిరావును ఆదర్శంగా తీసుకోవాలి

సైఫాబాద్, మే 10 ప్రభాతవార్త: దేశంలో దళితుల ఐక్యత కోసం, షెడ్యూల్ కులాల విచ్ఛిన్నంకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేసి మాలల ఆత్మగౌరవ గళాన్ని వినిపించింది పి.వి.రావు మాత్రమేనని సుప్రీం కోర్టు న్యాయవాది వల్లమూరి కృష్ణస్వరూప్ స్పష్టం చేశారు. ఐహెచ్ఆర్‌సి కార్యాలయంలో జరిగిన పి.వి.రావు జయంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మాలల హక్కులు, రక్షణ కోసం, వర్గీకరణ రద్దు కోసం తన ఉద్యోగాన్ని, కుటుంబాన్ని సైతం పట్టించుకోకుండా మాల జాతి కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహానుభావుడు పి.వి.రావు అని కొనియాడారు. నేటి మాల జాతి యువత పి.వి.రావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మాల జాతి మనుగడకు దోపిడి మనువాద కుల పాలకులపైన తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొంత మంది మాల నాయకులు తెలుగు రాష్ట్రాలలో మనువాద పాలకులకు అమ్ముడుపోయి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మారడం జాతికి ద్రోహం చేయడమేనన్నారు.

చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ ఈఓగా సుశీల్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

చిక్కడపల్లి, మే 10 ప్రభాతవార్త: చిక్కడపల్లిలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి గా సుశీల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆదిలాబాద్ జిల్లా నర్మాడా ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న ఆయనను డెప్యూటేషన్‌పై ఇక్కడికి బదిలీ చేస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ ఈఓగా సేవలందించిన అంబుజ ఈ ఆలయం నుండి రిలీవ్ చేస్తూ కేవలం అమీర్‌పేట్‌లోని కనకదుర్గ దేవాలయానికి పరిమితం చేసారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సుశీల్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వామివారి సేవలు, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ, పారదర్శకమైన పాలన అందిస్తానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొని నూతన ఈఓకు స్వాగతం పలికారు.

కాంగ్రెస్ కార్యకర్త నర్సింగ్‌రావుకు ధైర్యం చెబుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

చౌటకూరు, మే 10, ప్రభాతవార్త: కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు ఆపదలో అండగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని శివంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మన్నె నర్సింగరావు అనారోగ్యానికి గురికావడంతో కాలుకు శస్త్ర చికిత్స చేసి తొలగించారు. కార్యకర్త నర్సింగ్‌రావుకు కృత్రిమ కాలు అమర్చేలా చొరవ తీసుకోవాలంటూ ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు హైద్రాబాద్‌లోని మంత్రి నివాసానికి చేరకుని వినతి చేయగా కృత్రిమ కాలు ఏర్పాటు అయ్యేలా చూస్తానని మంత్రి భరోసా కల్పించారు. మన్నె నర్సింగరావు కుమార్తె కళాశాలలో విద్యను అందుకుంటున్నట్లు, ఫీజులో రాయితీ ఇప్పించాలని మంత్రికి వినతి చేయగా రాయితీ సైతం ఇప్పిస్తానని, కార్యకర్తలకు అండగా ఉండటమే తన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, శివంపేట గ్రామ సర్పంచ్ కొత్తగడి సంధ్యారాణి మల్లికార్జున్‌గౌడ్, నాయకులు జావీద్, శివ ప్రసాద్, చాకలి అశోక్, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

గ్రామ రెవిన్యూ సహాయకులకు వేతనాలివ్వాలి

పుల్‌కల్, మే 10, ప్రభాతవార్త: గ్రామ రెవిన్యూ సహాయకులు (వీఆర్ఏ)లకు వేతనాలు చెల్లించి అర్హత గల వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని గ్రామ పాలన అధికారి అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాయికోటి సత్యనారాయణ, బి లక్ష్మణ్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం అధ్యక్ష, కార్యదర్శులు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో జిల్లాలో 272 మంది గ్రామ రెవిన్యూ సహాయకులుగా గత కొన్నేళ్లుగా రెవిన్యూ శాఖను నమ్ముకుని పని చేస్తున్నారని గుర్తు చేశారు. చాలీచాలనీ గౌరవ వేతనంలో పని చేస్తూ అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏలకు ప్రతి నెల వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి అర్హత గల వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని సత్యనారాయణ, లక్ష్మణ్‌లు కోరారు.

ప్రత్యేక వాహనాల్లో మోడీ సభకు



అల్లాదుర్గం నుంచి సికింద్రాబాద్‌లో మోడీ సభకు బయలు దేరిన బిజెపి నాయకులు

అల్లాదుర్గం, మే 10, ప్రభాతవార్త: సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది హాజరయ్యే సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు ఆదివారం తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో బిజెపి నాయకులు నరేంద్ర మోదికి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. మోది సభకు బయలుదేరి వెళ్లిన వారిలో బిజెపి జిల్లా నాయకులు కంచరి బ్రహ్మం, శ్యామయ్య, సిద్దిరాములు, టేక్మాల్ మండల బిజెపి అధ్యక్షులు శంకర్, నాయకులు సతీష్, బద్రీనాథ్, గణపతి తదితరులు ఉన్నారు.

వెల్దుర్తి నుండి విజయవాడకు బయలుదేరిన హనుమాన్ స్వాములు.

విజయవాడకు తరలిన హనుమాన్ స్వాములు

వెల్దురి మే 10, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన వెల్దుర్తిలో హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు కఠోర దీక్షతో 41 రోజులు భజనలతో రోజు పూజ కార్యక్రమం చేపట్టారు. ఆదివారం నాడు స్థానిక విఠలేశ్వరాలయం నుండి హనుమాన్ దేవాలయం వరకు స్వాములు భారీ సంఖ్యలో పాల్గొని హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములు వాహనంలో విజయవాడకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్వాములు కే గణేష్ స్వామి. కే వెంకటేశం స్వామి. కన్నె స్వాములు తరలి వెళ్లారు.

విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసానికి ప్రత్యేక శిక్షణ

నర్సాపూర్ మే 10, ప్రభాతవార్త :

విద్యార్థులలో సృజనాత్మకత, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి నర్సాపూర్ పిఎంసి జడ్పిహెచ్ఎస్ బాయ్స్ నర్సాపూర్ పాఠశాలలో ప్రత్యేక సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌమ్యా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈనెల మే 11 నుండి మే 25 వరకు ఉదయము ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు 15 రోజులపాటు సమ్మర్ క్యాంపు కొనసాగుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు ఆత్మవిశ్వాసము పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస తరగతులు, మానసిక ప్రశాంతత కోసం యోగా ధ్యానము, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే క్రీడా కార్యక్రమాలు ఇండోర్ గేమ్స్, క్లాసికల్ డాన్స్, కంప్యూటర్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ చిత్రాలు బొమ్మలు గీయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుమన్నారు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వేలికి తీయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు ఈ మేరకునర్సాపూర్ పట్టణంలోని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రధానోపాధ్యాయులు సౌమ్యా నాయక్ అన్నారు.

నేటి నుంచి సమ్మర్ క్యాంపు

పాపన్నపేట, మే 10, ప్రభాతవార్త : మండల కేంద్రమైన పాపన్నపేట పి యం శ్రీ ఉన్నత పాఠశాలలో ఈనెల 11 నుండి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ లు వెల్లడించారు. 6 నుంచి 9వ తరగతి చదివే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ క్యాంపుకు పాఠశాల పాపన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భట్టు నాగరాజు ఇన్చార్జిగా వ్యవహరిస్తారని వారు వివరించారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతి భను వెలికితీసేలా సమ్మర్ క్యాంపు లు ఏర్పాటు చేసినట్లు వారన్నారు. మ్యూజిక్, యోగ, ఇండోర్ గేమ్స్, వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నైపుణ్యా న్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

వెల్దుర్తిలో నేటి నుండి 15 రోజుల వరకు సమ్మర్ క్యాంపు

వెల్దురి మే 10, ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 11 నుండి 26 వరకు 15 రోజులపాటు సమ్మర్ క్యాంప్ నిర్వహించబడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత. నాయకత్వ లక్షణాలు. క్రమశిక్షణ. వ్యక్తి వికాసాన్ని పెంపొందించడానికి నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు.

న్యామతాబాద్‌లో హేమరెడ్డి మల్లమ్మ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న దృశ్యం

ఘనంగా హేమారెడ్డి మల్లమ్మ జయంతి

న్యాల్‌కల్, మే 10, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం హేమారెడ్డి మల్లమ్మ జయంతి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని న్యామతాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కూడలిలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హేమారెడ్డి మల్లమ్మ చిత్రపటానికి పూజాకార్యక్రమాలు నిర్వహించి జయంతివేడుకలను కనులపండువగా జరుపుకున్నారు.

నేటి నుంచి గ్రామాల్లో జనాభా గణన

న్యాల్‌కల్, మే 10, ప్రభాతవార్త: ఈ నెల 11వ తారీఖు నుంచి జూన్ 9వ తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో జనాభా గణన-2027 కార్యక్రమంలో భాగంగా హౌస్ లిస్టింగ్, హౌజ్ ఎన్యూమరేషన్ కార్యక్రమాలను నిరర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ప్రభులు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి ఉపాధ్యాయులు చేరుకుని గృహాల వివరాల నమోదు ప్రక్రియను చేపడతారన్నారు. గ్రామానికి చేరుకున్న ఉపాధ్యాయులకు ప్రజలు, ప్రజాప్రతినిధులు తమవంతు సహకరించాలన్నారు. గ్రామాలకు, ఇండ్లకు చేరుకున్న ఉపాధ్యాయులకు ఉద్దేశపూర్వకంగా ఎవరైనా ఇబ్బందులు సృష్టిస్తే పాపులేషన్ సెన్సెస్ యాక్ట్ 1948 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ హెచ్చరించారు.

రేషన్ కార్డుల దరఖాస్తుల పెండింగ్‌తో లబ్ధిదారుల ఆందోళన

మొగుడంపల్లి, మే 10, ప్రభాతవార్త: తహసీల్దార్ కార్యాలయం నిత్యం ధరఖాస్తు దారులతో సందడిగా మారుతోంది. రేషన్ కార్డుల కొరకు (కొత్త కార్డులు, కార్డులో పేర్ల చేర్పులు, తొలగింపు) ధరఖాస్తులు చేసుకున్న ప్రజలు నెలల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామనులు కొలిక్కి రావడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుకునేందుకు రేషన్‌కార్డులు తప్పనిసరికావడంతో కొత్త కార్డులు, ఉన్న కార్డుల్లో తమ కుటుంబ సభ్యుల పేర్ల చేర్పించేందుకు కార్యాలయానికి నిత్యం వస్తూ గంటల తరబడి కార్యాలయం వద్ద నిరీక్షించి పనులు పూర్తికాక ఉసూరు మంటూ ఇండ్లకు తిరిగి వెళ్లిపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారుల నుంచి అప్రూవల్ రాకపోవడంతోనే కొత్త రేషన్ కార్డుల జారీలో ఆలస్యం జరుగుతోందని తెలుస్తోంది. కార్యాలయంలో పని చేస్తున్న ఆపరేటర్లకు జనగణనకు సంబంధించి బాధ్యతలు అప్పగించడంతో రేషన్ కార్డుల పనులకు పూర్తి స్థాయిల పనులు నిర్వహించలేకపోతున్నట్లు ప్రచారం సాగుతోంది. జిల్లా అధికారులు స్పందించి రేషన్ కార్డుల కొరకు ధరఖాస్తులు చేసుకున్న వారికి వెంటనే రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

తుమ్మూర్‌లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

తమ్మూర్‌లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే

మనూర్, మే 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని తుమ్మూర్‌లో ఆర్గోళ్ల విటమ్మ మోహన్‌రెడ్డి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించి గృహ ప్రవేశం చేసి ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంజీవులు, మాజీ సర్పంచ్, నాయకులు బ్రాహ్మనందరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, సంజీవరెడ్డి, పండరిరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు హద్నూర్ కళాశాలలో ప్రజా పాలన-ప్రగతి నివేదిక

న్యాల్‌కల్, మే 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 11వ తారీఖు నుంచి 17వ తేదీ వరకు ప్రజా పాలన-ప్రగతి నివేదిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ల్యామ్ మేరీ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అయ్యే కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, కళాశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, గ్రామ ప్రముఖులు, పోషకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ ల్యామ్ మేరీ సూచించారు.

విద్యుత్ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం చేయొద్దు

చిన్నకోడూరు,మే 10,ప్రభాతవార్త :

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

విద్యుత్ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని యువ నాయకులు వంగ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కస్తూరిపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించిన బాధిత కుటుంబీకులను ఆదివారం ఆయన పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో ఆటలాడే నిర్లక్ష్యాన్ని ఇకపై జరగకుండా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి విషాద ఘటనలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబీకులకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.అలాగే చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన కుండె తిరుపతి(బీరన్న) ఆధ్వర్యంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎం.భూపతిరెడ్డి, గుడిసే యాదగిరి, రడం కనకయ్య కుటుంబాలను ఆయన వంగ రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బట్టు వంశీ, టీంకు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయకండి

ఎఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి

నంగునూర్, మే 10, ప్రభాతవార్త :

విలేకరులతో మాట్లాడుతున్న ఎఎంసి చైర్మన్ యాదగిరి

రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మతిలేని విమర్శలు చేస్తున్నారని ఎఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి మండిపడ్డారు. నంగునూర్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులకు కెసిఆర్, హరీష్‌రావులే కారణమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్యకర్తలకు దొచిపెట్టడానికి ధాన్యం కొనుగోళ్లలో తాలు, తరుగు పేరిట ఆడ్డగోలుగా క్వింటాళ్ల కొద్ది కట్టింగులు పెట్టి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి ఇప్పుడేమో సన్నాయ్ నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టుల పేరిట అవినీతికి పాల్పడి నేడు చిలుకపలుకులు పలడకం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాజెక్టుల విషయంలో మాట్లాడే కనీస నైతిక హక్కు హరీష్‌రావుకు లేదన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధరను చెల్లిస్తుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్చిన సత్తయ్య, బాగు శ్రీకాంత్ యాదవ్,తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి కాల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

కొండపాక, మే 10, ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11 నుండి 25వ తేది వరకు వేసవి కాల శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంఈఒ బచ్చలి సత్తయ్య తెలిపారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00గంటల వరకు నిర్వహిస్తామని పెర్కొన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న ఆసక్తి గల విద్యార్థులు ఈ వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా ఈ నెల 11 నుండి 17వ తేది వరకు విద్యా వారోత్సవాల్లో ప్రతిరోజు జరిగే కార్యక్రమాలను అయా పాఠశాలల్లో నిర్వహించాలని అయన సూచించారు.

భక్తులతో పోటెత్తిన తునికి నల్లపోచమ్మ ఆలయం

కౌడిపల్లి, మే 10, ప్రభాతవార్త:

జిల్లాలలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన తునికి నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం నాడు భక్తులతో పోటెత్తింది. ఉదయం నుండియే భక్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. తునికి నల్ల పోచమ్మ ఆలయ ఇంచార్జి ఈవో రంగారావు, అభివృద్ధి కమిటి చైర్మెన్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి శివప్ప వేద మంత్రాల నడుమ అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు దర్శనాలను కల్పించారు. కౌడిపల్లి పద్మశాలి సంఘం మండల యూత్ అధ్యక్షులు సంబారపు తిరుమల్లేశ్ తన కుటుంబ సభ్యులు కలిసి వచ్చి తునికి నల్లపోచమ్మ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు జరిపించారు. భక్తులు శివసత్తుల శిగాలు, డప్పు చప్పుల దరువుల నడుమ అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయం చుట్ట ప్రదక్షిణలు చేసిన తర్వాత అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాలను పెట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గర్భగుడిలో అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి, అమ్మ ఆశీర్వాచనం పొందారు. కొంత మంది భక్తులు తమ కోరికలు తీర్చిన తల్లికి ఓడి బియ్యం సమర్పించి, జంతుబలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయం సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వేసవి ఎండ తీవ్రత రూపం దాల్చుతున్న సందర్భంలో ఆలయంకు విచ్చేసే భక్తులకు త్రాగునీటి సమస్య రాకుండా ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, ఆలయ సిబ్బందితో మౌళిక సదుపాయాలను

తునికి నల్ల పోచమ్మకి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటున్న దృశ్యం

కల్పిస్తున్నట్లు ఈవో తెలిపారు.

దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు తోచినంత విరాళాలు ఇస్తే భక్తులకు సౌకర్యార్థం కాటేజ్‌లు నిర్మించబడుతాయని ఇంచార్జి ఈవో రంగారావు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉప సర్పంచ్ మధుసూధన్ గౌడ్, ఆలయం జూనియర ఆసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ పూజారి రాజేశ్వర్, విజ్ఞేశ్ అప్ప, గ్రామ పెద్దలు సాయా గౌడు, శంకర్, శేఖర్, చల్ల మల్లేశం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనసంద్రంగా నల్లపోచమ్మ ఆలయం

మనూర్, మే 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని బోరంచ గ్రామంలో స్వయంభూవుగా కొలువుండి భక్తులచే నిత్య పూజలందుకుంటున్న శ్రీ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో జనసంద్రంగా మారింది. ఆలయంలో కొనసాగుతున్న 7వారాల జాతర ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దస్వామి, నాగయ్యస్వామి, ప్రవీణ్‌స్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు

నల్లపోచమ్మ అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తుల దృశ్యం

పుల్‌కల్ శివాలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

పుల్‌కల్‌లో శివాలయంలో విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ చైర్మన్ మఠం భిక్షపతి

పుల్‌కల్, మే 10, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పుల్‌కల్‌లో కొత్తగా నిర్మించిన శివాలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నేత్ర పర్వంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు మాజీ కార్పోరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి హాజరై ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మఠం భిక్షపతికి ఆలయ కమిటి బాధ్యులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసచారరి, మాజీ సర్పంచ్ శ్రావణ్, వార్డు సభ్యులు అబిక్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ క్రికెట్ టోర్నమెంట్ ఘన ముగింపు

సదాశివపేట, మే 10, ప్రభాతవార్త :

గ్రామీణ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ అనంతరం కార్పొరేట్ జట్ల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లతో విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో పలు ప్రముఖ సంస్థలకు చెందిన జట్లు పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డాయి.ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆక్సీజెంటా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ జట్టు విజేతగా నిలిచి విన్నర్ ట్రోఫీని అందుకుంది. అలాగే గ్లాండ్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ జట్టు రన్నరప్‌గా నిలిచి రన్నర్ ట్రోఫీని సొంతం చేసుకుంది.ఈ సందర్భంగా వెల్నెస్ హాస్పిటల్స్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ గౌతమ్ విజేత జట్టుకు విన్నర్ కప్‌ను అంద జేశారు. అలాగే మార్కెటింగ్ జనరల్ మేనేజర్ గఫ్ఫార్ రన్నరప్ జట్టుకు రన్నర్ కప్‌ను ప్రదానం చేశారు.టోర్నమెంట్ మొత్తం క్రీడాస్ఫూర్తితో, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. పాల్గొన్న అన్ని జట్లు అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించగా, ప్రేక్షకులు మ్యాచ్‌లను ఆసక్తిగా వీక్షించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామీణ మరియు కార్పొరేట్ జట్లకు, నిర్వాహకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ వెల్నెస్ హాస్పిటల్స్ యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

విజేతలకు బహుమతులు అందిస్తున్న గౌతమ్

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన మంత్రికి కృతజ్ఞతలు

సదాశివపేట, మే 10 (ప్రభాత వార్త):

మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్న రైతులు

తేదీ 04.05.2026 నాడు మంజీరా రైతు సంఘం మరియు భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో జొన్నలు, శెనిగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర మంత్రి గౌరవ దామోదర్ రాజనర్సింహ గారిని కోరగా, వెంటనే స్పందించి ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నందుకు రైతులు ఈరోజు మంత్రి గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ, రైతుల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సహకరించిన మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్ర మంలో టి. పృథ్వీరాజు అధ్యక్షులు, నర్సింహారెడ్డి అధ్యక్షులు, వెంకట్రావు, ధనంజయ్, గోపురాజు, అల్లంరెడ్డి, సదానందరెడ్డి, రాజు తదితర సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే..

పాపన్నపేట, మే 10, ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగవంతం పెంచాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచించారు.ఆదివారం సాయంత్రం పాపన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు.కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని స్థానిక నాయకులు, రైతులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి పలువురు రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడారు.రైతులకు ఇబ్బందులు లేకుండా మిల్లుకు వచ్చిన వెంటనే ధాన్యాన్ని ఖాళీ చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్లర్లకు సూచించారు.రైతులు అధైర్య పడవద్దని పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు.అధికారులు ఎప్పటికపుడు కొనుగోలు ప్రక్రియను పరిశీలించాలని సూచించారు.ఎమ్మెల్యే వెంట మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, మండల నాయకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంతప్ప, శ్రీనివాస్, హీరాలాల్, గౌస్, తదితరులున్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మిల్లర్‌లతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్ రావు

నాగోని గుంట తండాలో ఉచిత వైద్య శిబిరం

ప్రజలకు ఉచితంగా మందులను పంపిణీ

నర్సాపూర్ , మే 10, ప్రభాతవార్త :

అటవీశాఖ అధికారులు, నితిన్ ట్రస్ట్ చైర్మన్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నర్సాపూర్ మండలంలోని పిల్లి కుంట్ల తాండ గ్రామపంచాయతీ పరిధిలో గల నాగోని కుంట తండాలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తండగ్రామ సర్పంచ్ ధరావత్ పద్మ దారాసింగ్ సమక్షంలో తండావాసులు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో తండావాసులందరికీ డాక్టర్లు బి పి షుగర్ అల్సర్ ఎసిడిటీ వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. అంతేగాక ఈ వేసవి కాలంలో ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ సందర్భంగా నితిన్ ట్రస్ట్ చైర్మన్ రవి నాయక్ మాట్లాడుతూ దూర ప్రాంతాలైన తండాలలో వైద్య సేవలు చేయించుకోలేని వారికి తమ ట్రస్టు ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాలను తండా వాసులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ పద్మ ధారాసింగ్ మాట్లాడుతూ నితిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రవి నాయక్ మారుమూల ప్రాంతమైన మా తండాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి తండావాసులకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ నగర్ సర్పంచ్ మధుకర్ రెడ్డి, తొండ ఉప సర్పంచ్ విట్టల్, మాజీ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, వార్డు సభ్యులు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

నాగోని గుంట తండాలో ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న నితిన్ ట్రస్ట్ చైర్మన్ రవి నాయక్ తదితరులు

నరేంద్ర మోడీ సభకు బయలుదేరిన బిజెపి నాయకులు

తెలంగాణలో బిజెపి శకం ప్రారంభానికి మోడీ సభ దోహదం

కొల్చారం, మే10 ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న సందర్భంగా కొల్చారం మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ గ్రామాల నుంచి స్వచ్ఛందంగా బయలుదేరారు.ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ, ఈ సభ తెలంగాణలో బిజెపి శకం ఆరంభానికి నాంది పలుకుతుందని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని, రూ.8 వేల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రానికి సహకారం అందించేందుకు వచ్చినట్లు తెలిపారు.అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామపంచాయతీలకు, సర్పంచులకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలోని మారుమూల గ్రామాల్లో కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బీజేపీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల టోల్గేట్ నుండి ప్రారంభం బిజెపి నాయకులు

మోడీ సభకు భారీగా తరలిన బిజెపి శ్రేణులు

గుమ్మడిదల, మే 10, ప్రభాతవార్త :

గుమ్మడిదల మండల కేంద్రం నుంచి మండల అధ్యక్షులు కావలి బలేష్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో నిర్వహించిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు గుమ్మడిదల మండల శాఖ నుండి భారీ సంఖ్యలో బిజెపి కార్యకర్తలు, నాయకులు, ప్రముఖులు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, మండల కోశాధికారి బొడ్డు రాజశేఖర్, మహిళా కౌన్సిలర్ విజయలక్ష్మి , రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు యాదగిరి, మాజీ ప్రధాన కార్యదర్శులు రామిరెడ్డి, రఘువరెడ్డి పాల్గొన్నారు.

అలాగే శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు, భూత్ అధ్యక్షులు యాదగిరి, తాళ్ల నరసింహ, ముత్యాల్ గౌడ్, కొత్తపల్లి మధు, బాగయ్య, రామిరెడ్డి, నల్లవల్లి ప్రశాంత్, సాయికుమార్ రెడ్డి, దోమడుగు వెంకటేష్, వడ్డే రాజు, కౌన్సిల్ కాంటెస్ట్ సభ్యులు సాయికుమార్, మహిళా కార్యకర్తలు అనిత, గీత రాజకుమారి తదితరులు భారీగా పాల్గొన్నారు.ప్రధాని మోదీ సభ విజయవంతం కావాలని బీజేపీ శ్రేణులు ఆకాంక్షి స్తూ ఉత్సాహంగా సభకు హాజరయ్యారు.

ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మున్సిపల్ చైర్మన్

గుమ్మడిదల, మే 10, ప్రభాతవార్త :

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు రాం నగర్ కాలనీకి చెందిన ఎండీ అహ్మద్ ఖాన్ తల్లి అప్సరి బేగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆకుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.తన సీకేజీ యువసేన సభ్యుల ద్వారా కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి, వారి దుఃఖాన్ని పంచుకున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన చైర్మన్ కుమార్ గౌడ్ సేవాభావాన్ని కాలనీ వాసులు అభినందించారు. బాధిత కుటుంబ సభ్యులు కూడా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సికెజి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండలంలో జనాభా గణన

జహీరాబాద్, మే 10, ప్రభాతవార్త :

జహీరాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో జనాభా గణన-2027 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్ మరియు హౌస్ ఎన్యూమరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పి. దశరథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రతి గ్రామంలో వారికి కేటాయించిన బ్లాకులను సందర్శించి గృహాల వివరాల నమోదు ప్రక్రియ చేపడతారని ఆయన పేర్కొన్నారు. మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు జనాభా గణన కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.జనాభా గణన సందర్భంగా ఏవైనా సందేహాలు లేదా సమాచారం కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు .